

అటవీ సంపదను సంరక్షించాలి

కుభీర్ మార్చి13: అటవి సంపదను సంరక్షించాలని మండల అటవీ అధికారి కోటేశ్ అన్నారు. బుధవారం మండలంలోని డొడర్న కిషాన్ నాయక్ తండాలో అటవీ సంపద రక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అటవీప్రాంతం విస్తీర్ణం అధికంగా ఉంటే వర్షాలు పడతాయని, వాతావరణం బాగుటుందన్నారు. వేసవిలో అటవీప్రాంతంలో రైతులు నిప్పు పెట్టవద్దని సూచించారు. అలాగే పంటచేన్లకు విద్యుత్ తీగలు పెట్టడం, అటవి ప్రాంతంలో నిప్పు పెట్టడం లాంటివి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ వీసీసీ చైర్‌పర్సన్ గణపతి, తదితరులున్నారు.



- ఫిరాయింపులపై అప్రమత్తమైన బీఆర్‌ఎస్ హైకమాండ్
- ఆలస్యంగా దిద్దుబాటు చర్యలు
- పార్టీ జిల్లా నేతలను బుజ్జగిస్తున్న అగ్రనేతలు
- రంగంలోకి కేటీఆర్, హరీష్ రావులు
- మార్టిని వీడొద్దు.. భవిష్యత్ మనదేనంటూ భరోసా
- చేరికలపై కొనసాగుతున్న ఉత్కంఠ

బీఆర్ఎస్‌లో బుజ్జగింపులు!

నిర్మల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): గత నాలుగైదు రోజులుగా జిల్లా రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల పర్వం ఆసక్తికరంగా మారుతోంది. ముఖ్యంగా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారన్న వ్యవహారం ఇక్కడి రాజకీయవర్గాలను కుదిపేస్తోంది. గత కొంతకాలం నుంచి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చాప కింద నీరులా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. దీనికి అనుగుణంగానే ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుండడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే నిర్మల్ జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ తరపున బలమైన నేతగా గుర్తింపు పొందిన మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఆయన వెంట భారీసంఖ్యలో ఆ పార్టీ శ్రేణులు అనుసరించనున్నాయన్నది బహిరంగ రహస్యమే. ఆయనకు సన్నిహితుడైన ముథోల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని అంటున్నారు.

రంగంలోకి బీఆర్ఎస్ అగ్ర నేతలు

మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు సైతం పార్టీ కార్యకర్తలంతా పార్టీ మారే ఆలోచనలలో జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉందంటూ ఆ పార్టీ అధిష్ఠానం ఆలస్యంగా గుర్తించిందని అంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవంతో పూర్తిగా డీలా పడిన బీ ఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా బీఆర్‌ఎస్ పార్టీ నేతలంతా కాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తుండడం ఆ పార్టీ అధిష్ఠానాన్ని షాక్‌కు గురిచేస్తోంది. ముఖ్యంగా రెండుసార్లు మంత్రి పదవి చేపట్టి బీఆర్‌ఎస్‌లో బలమైన నేతగా గుర్తింపు పొందిన అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పార్టీ మారబోతున్నారన్న వ్యవహారం రాజకీయవర్గాలను నివ్వెరపరుస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్న బీఆర్‌ఎస్ అధిష్ఠానం ఎట్టకేలకు ఆలస్యంగా రంగంలోకి దిగింది. ఇప్పటికే మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి లతో పాటు చాలామంది సీనియర్ నాయకులు, కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మానసికంగా సిద్ధమైన తరుణంలో బీఆర్‌ఎస్ పార్టీ అధిష్ఠానం రంగంలోకి దిగడం విమర్శలకు సైతం తావిస్తోంది.

భవిష్యత్ మనదేనంటూ భరోసా..

ఇంద్రకరణ్ రెడ్డినే కాకుండా జిల్లాలోని ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, కార్యకర్తలందరినీ బుజ్జగించేందు కోసం అగ్రనేతలు రంగంలోకి దిగారు. గత రెండురోజులుగా ఆ పార్టీ అగ్రనేతలైన మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు జిల్లాలోని చాలామంది సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో ఫోన్‌లో మాట్లాడుతూ బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారంటున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హరీశ్‌రావు, కేటీఆర్‌లు జిల్లాలోని బీఆర్‌ఎస్ పార్టీ నేతలందరితో ఫోన్‌లో మాట్లాడడం ప్రాధాన్యతను సంతరించుకుంటోందంటున్నారు. బీఆర్‌ఎస్ పార్టీని వీడవద్దని భవిష్యత్ తమదేనంటూ వారు భరోసా కల్పించే ప్రయ త్నం చేస్తున్నారు. పార్టీ అందరికీ గుర్తింపునిస్తుందని, భవిష్యత్‌లో మరింత గుర్తింపునిచ్చి పదవుల పరంగా, రాజకీయంగా ప్రాధాన్యతనిస్తుందంటూ వారు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారంటున్నారు. మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి అత్యంత ప్రాధాన్యత కల్పించిన అంశాన్ని వారు గుర్తుచేస్తున్నారు. ఇంద్రకరణ్‌రెడ్డికి రెండుసార్లు మంత్రి పదవిని కట్టబెట్టామని, జిల్లాలో ఆయనకు అత్యధిక ప్రాధాన్యతను కల్పించామని ఈ ఇద్దరు మాజీ మం త్రులు స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ నేతలకు వివరించినట్లు చెబుతున్నారు. పార్టీ మారవద్దని, అధిష్ఠానం అందరికి అండగా ఉంటుందంటూ కూడా వారు స్పష్టంచేసినట్లు సమాచారం. అయితే గతంలో ఎన్నడూలేని విధంగా ఏకంగా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు తమతో ఫోన్‌లో మాట్లాడడాన్ని నేతలంతా భిన్నరకాలుగా వర్ణిస్తున్నారు. మొదట్లో అంతటా ఇంద్రకరణ్‌రెడ్డికే ప్రాధాన్యత కల్పించి తమకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని నేతలు ప్రస్తుతం ఫోన్ చేసి నచ్చజెప్పుతుండడం పట్ల వీరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఆలస్యంగానైనా బీఆర్‌ఎస్ పార్టీ కళ్లు తెరిచి తమ నాయకులు, కేడర్ చేజారకుండా చూసుకునేందు కోసం దిద్దుబాటు చర్యలు చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చకు తావిస్తోందంటున్నారు.

ఓడలు బండ్లవుతున్నాయ్..

ఓడలు బండ్లవుతాయన్న నానుడి ప్రస్తుతం నిర్మల్ జిల్లా రాజకీయాలను విశ్లేషిస్తే అవగతమవుతోంది. నిన్నమొన్నటి వరకు బీఆర్‌ఎస్ పార్టీలో మంత్రిగా అన్ని తానై వ్యవహరించిన ఇంద్రకరణ్‌రెడ్డి అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు జరుపుతున్న ప్రయత్నాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కారణంగా బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీహరిరావు పార్టీ అధికారంలోకి రాగానే ఆయన పార్టీ పరంగా తన నాయకత్వ లక్షణాలను చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్యేకు సమాంతరంగా వ్యవహరించే దిశగా పావులు కదుపుతున్నారు. ఇక అధికారపార్టీ నేతగా, డీసీసీ అధ్యక్షుడిగా ఇక నుంచి అన్ని తానై ముందుంటానని ఆశించారు. ఇందులో భాగంగానే గత కొద్దిరోజుల నుంచి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే దిశగా శ్రీహరిరావు ప్రయత్నాలు మొదలుపెట్టారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలే కాకుండా ఆయా పార్టీల్లోని ద్వితీయ శ్రేణి అసంతృప్తి నేతలు శ్రీహరిరావుకు టచ్‌లోకి వస్తున్నారు. ఇదిలా ఉండగా పార్టీ ఘోరమైన పరాభవంతో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వర్గమంతా పూర్తిగా నిరాశ నిస్పృహల్లోకి వెళ్లిపోయింది. ఓటమితో ఇంద్రకరణ్‌రెడ్డి సైతం డీలా పడిన కేడర్‌లో నిత్తేజం నిండుకుంది. తమ రాజకీయ భవిష్యత్‌పై అగమ్యగోచరతను ఎదుర్కొంటున్న బీఆర్‌ఎస్ కేడర్‌కు ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న వ్యవహారం ఒక్కసారిగా ఊపునిచ్చిందంటున్నారు.

ఐకే రెడ్డి చేరికపై కాంగ్రెస్‌లో వ్యతిరేకత

ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలంతా ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ పెద్దఎత్తున ఒత్తిడి తీసుకువస్తుండడం గమనార్హం. అలాగే రాష్ట్రంలోని ఓ కీలకమంత్రితోపాటు కాంగ్రెస్‌కు చెందిన పలువురు రాష్ట్రస్థాయి నాయకులు ఇంద్రకరణ్ రెడ్డిని పార్టీలో చేర్పించేందుకు పెద్దఎత్తున ప్రయత్నాలు సాగిస్తున్నారంటున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే వ్యవహారం శ్రీహరిరావు వర్గానికి మింగుడుపడడం లేదంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వ్యయప్రయాసాలను ఓర్చి ఇటు బీఆర్‌ఎస్, అటు బీజేపీని ఢీకొనడమే కాకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ముఖ్యంగా ఇంద్రకరణ్‌రెడ్డి అవినీతిపై రాజీ లేకుండా పోరాడుతున్నామని, ఇలాంటి సమయంలో ఆయనను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ఏ మేరకు సమంజసం అంటూ శ్రీహరిరావు వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. మొదట్లో బీఆర్‌ఎస్ పార్టీలో కొనసాగిన శ్రీహరిరావును పొమ్మనలేక పొగపెట్టిన చందంగా ఇంద్రకరణ్‌రెడ్డి పార్టీ నుంచి బయటకుపంపారని అయితే కాంగ్రెస్‌లో కీలకంగా మారుతున్న శ్రీహరిరావుకు ప్రస్తుత ఐకేరెడ్డి వ్యవహారం మరోసారి తలనొప్పిగా మారనుందని అంటున్నారు. కాగా ఇంద్రకరణ్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరమవుతున్నాయి.

చర్చనీయాంశమవుతున్న అగ్రనేతల ఫోన్లు

మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్న పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలను తమ పార్టీ అగ్రనేతలైన మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు బుజ్జగిస్తున్న వ్యవహారం చర్చనీయాంశమవుతోంది. గత రెండురోజుల నుంచి మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలకు నేరుగా ఫోన్లు చేసి పార్టీ మారవద్దంటూ నచ్చజెప్పుతుండడం పార్టీ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. భవిష్యత్‌లో అన్నిరకాల ప్రాధాన్యత కల్పిస్తామంటూ నచ్చజెప్పుతున్నారు. ఈ బుజ్జగింపుల పర్వం ఏ మేరకు ప్రయోజనం చేకూర్చుతుందోనన్నది ఆసక్తికరంగా మారుతోంది.



అలేఖ్య హత్య వివరాలను అడిగి తెలుసుకుంటున్న మందకృష్ణ మాదిగ

అలేఖ్య కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

ఖానాపూర్, మార్చి13: ఖానాపూర్‌లో హత్యకు గురైన అలేఖ్య కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో గల అలేఖ్య కుటుంబాన్ని మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా అలేఖ్య హత్య కేసులో జరిగిన ఉదంతాన్ని స్థానిక సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలేఖ్యను హత్య చేసిన ప్రేమోన్మాదికి కఠిన శిక్షపడాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆయన వెంట సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గొర్రె గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ముథోల్, మార్చి13: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ముథోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరం కోసం టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ సంస్థ కరీంనగర్ జిల్లా అల్గునూర్ పాఠశాలలో 80 సీట్లు బాలికలు, 80 సీట్లు బాలుర కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి (బాలికలు) సీవోఈ పాఠశాలలో 80 సీట్లు 9వ తరగతిలో మాత్రమే రెగ్యులర్ ప్రవేశం కోసం దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే టీటీడబ్ల్యూఆర్‌ఈఐ సంస్థ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వికారాబాద్ జిల్లాలో పరిగి బాలికల స్కూల్‌లో 80సీట్లు, ఖమ్మంలో (బాలురు) స్కూల్ లో 90సీట్లు 8వ తరగతిలో మాత్రమే రెగ్యులర్ ప్రవేశం కోసం దరఖా స్తులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 సంవత్సరం 6వ తరగతి నుంచి 9వ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశానికి ప్రవేశ పరీక్ష బీఎల్ బీసీఈటీ 2024 అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా మార్చి 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశముందని తెలిపారు. పరీక్ష ఏప్రిల్ 21న ఉంటుందని, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి పంపిన ఆదేశాల మేరకు ప్రకటన జారీ చేయబడిందని తెలిపారు.

పీఎం సూరజ్ జాతీయ పోర్టల్ ఆవిష్కరణ వీక్షణం



ప్రధాని ప్రసంగం వీక్షిస్తున్న అధికారులు

నిర్మల్ కల్చరల్, మార్చి 13: ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఢిల్లీ నుంచి ఆవిష్కరించిన పీఎం సూరజ్ జాతీయ పోర్టల్ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా అధికారులు, వీధి వ్యాపారులు కలెక్టరేట్‌లో వీక్షించారు. ఆత్మనిర్బర్ భారత్ విధానంతో దేశంలో ఎంతోమంది యువ ఆవిష్కర్తలు వెలుగులోకి వస్తున్నారని ప్రధాని అన్నారు. ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు హన్మండ్లు, రాజేశ్వర్, ఎల్డీఎం చంద్రశేఖర్, కమిషనర్ రాజు హాజరయ్యారు.

మాజీ మంత్రి ఐకే రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

- అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే పార్టీ మార్పు యోచన
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, మార్చి13: మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని ఆ పార్టీ నాయకులు, శ్రేణులు పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని మండలాలు, పట్టణ నాయకులు బుధవారం డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరిరావుకు ఐకే రెడ్డిని పార్టీలోకి వ్యతిరేకిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, అర్జుమాన్, అజహర్, అయ్యన్నగారి పోశెట్టి తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంద్రకరణ్‌రెడ్డి పార్టీలు మారడంలో సిద్ధహస్తుడన్నారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్, వైఎస్‌ఆర్‌సీపీ, బీఎస్పీ పార్టీలు మార్చి చివరకు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకొని రెండుసార్లు మంత్రి పదవి చేపట్టారని పేర్కొన్నారు. తన హయాంలో మంత్రిగా అవినీతి, భూకబ్జాలకు పాల్పడ్డ ఇంద్రకరణ్ రెడ్డి అవి కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరాలని చూస్తున్నారని ఆరోపించారు. పదవుల కోసం ఎంతకైనా దిగజారే నైజం ఇంద్రకరణ్ రెడ్డిదన్నారు. ఎంతో మంది ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి కష్టపడి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని గెలిపించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎట్టి పరిస్థితిలోను ఇంద్రకరణ్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవద్దని కోరారు. కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని వినతి చేశారు. మతిన్, గణేష్, కేజర్, ప్రశాంత్, పూదరి అరవింద్, బురాజ్ సమావేశంలో పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లోకేశ్వరం, మార్చి13: మండలంలోని మన్మద్ ఎక్స్‌రోడ్ వద్ద నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను బుధవారం లోకేశ్వరం ఎస్సై రాజు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు పేర్కొన్నారు.

అనుమతిలేకుండా ఇసుక తరలిస్తే కేసులు

నర్సాపూర్(జి): ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై మునిగెల హన్మాండ్లు తెలిపారు. మండలంలోని అర్లి(కె) సుద్దవాగు నుంచి మంగళవారం అక్రమంగా తరలించి గ్రామశివారంలో డంప్‌చేసి తరలిస్తున్న ఇసుకను పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ షేక్ సమీర్, ట్రాక్టర్ యజమాని మక్బూల్ చాక్‌పల్లి గ్రామస్థులు, మండల గిర్దావర్ మౌర్య సుమలత ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేసు విచారణ చేపట్టిన పోలీసులు

సారంగాపూర్, మార్చి13: మండలకేంద్రంలో 25 రోజుల క్రితం ఎంపీపీ అవిశ్వాస ఎన్నికల సమయంలో ఇరు పార్టీల నాయకులు సదరు వ్యక్తిపై చేయి చేసుకోవడంతో ఇరు పార్టీల నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో బుధవారం డీఎస్పీ గంగారెడ్డి విచారణ చేపట్టారు. వివాదానికి సంబంధించిన కారణాలను ఇరువర్గాల నాయకులను అడిగి తెలుసుకొని కేసు విచారణ పూర్తైన వెంటనే వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. విచారణ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై చంద్రమోహన్‌లు ఉన్నారు.

చేతివృత్తుల వారికి చేయూతనివ్వాలి

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ కల్చరల్, మార్చి13: చేతివృత్తుల వారికి చేయూతనిచ్చే బాధ్యత అందరిదని అదనపు కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్ సూచించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్నోవేషన్ యాత్రికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మల్ కొయ్యబొమ్మలు, పెయింటింగ్స్ అంతర్జాతీయ ప్రాముఖ్యత ఉందన్నారు. వాటిపై విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. కొండాపూర్‌లో సమీకృత వ్యవసాయ క్షేత్రంలో సహజ పద్ధతుల్లో వ్యవసాయం, చేపలు, కోళ్ల పెంపకం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నెల 12 నుంచి 16 మధ్య ఇన్నోవేషన్ యాత్ర జరుగనున్నట్లు తెలిపారు.



ఇన్నోవేటివ్ యాత్రికులతో అదనపు కలెక్టర్

కొమరంభీమ్ ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

- కార్పొరేషన్ ఏర్పాటుతో ఏజెన్సీ 5వ షెడ్యూల్ ప్రాంత పరిరక్షణ, ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం
- తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య

నిర్మల్‌అర్బన్, మార్చి13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ఐదో షెడ్యూల్ పరిరక్షణ, ఆదివాసీ ప్రజల హక్కులు, చట్టాల కాపాడుతూ ఆదివాసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కొమరంభీమ్ ఆదివాసి కార్పొరేషన్‌ఏర్పాటు చేయడం హర్షణీయమని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనగణనలో ఆదివాసి తెగలవారిగా జనాభా వెలికి తీసి బహిరంగంగా ప్రకటించాలని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో ప్రభుత్వం అవలంబించిన ప్రజావ్యతిరేక విధానాలతో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అస్తిత్వం ప్రమాదపు అంచులకు చేరిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆదివాసి ప్రజలఅభివృద్ధి కోసం ప్రత్యేక హక్కులు, చట్టాలు అమలు చేసిన ఫలితంగానే నేడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ప్రజల స్థితిగతులలో కొంతమార్పు వచ్చిందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ఏజెన్సీ 5వ షెడ్యూల్ భూభాగాన్ని విచ్ఛిన్నంచేసేందుకు కొత్త చట్టాలు తెచ్చి ఆదివాసులను అడవికి దూరం చేసే ప్రయత్నం జరిగిందని గుర్తుచేశారు. దీన్ని గ్రహించిన సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొమరం భీమ్ ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరమని అన్నారు. ఆదివాసిలకు రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రాధాన్యత కల్పించి హక్కులు, చట్టాలు తేవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న బీజేపీ నాయకుడు మోహన్‌రావుపటేల్

లోకేశ్వరం,మార్చి13: మండలంలోని వట్టోలిలో ఇళ్లు కాలి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను బుధవారం బీజేపీ నాయకులు మోహన్‌రావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మూడు కుటుంబాలకు మూడుక్వింటాళ్ల బియ్యం, నగదుతో పాటు తాత్కాలికంగా ఉండేందుకు షెడ్డును నిర్మిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ రాజేశ్వర్, సాయినాథ్ పటేల్ ఉన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీ 70 ఎంఎం - శంషాబాద్ 11.00,2.30,6.00,9.00

మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM
PVR ICON - హైటెక్‌సిటీ 10.35AM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 1.15PM
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM

PVR ఎస్‌ఐ నోమ - మల్లాపూర్ 10.20PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.35PM
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM
INOX ఓరియన్ మాల్ - బోయినపల్లి 4.10PM
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 4.55PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM
Cinepolis సుధా - శాలిబండ 1.40PM
Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05
ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20
ఏసియన్ శ్రీ సినీప్లెక్స్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30

సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి 10.45,4.30,7.30,10.35
శ్రీ శివానీ - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM
సినిమాస్ - బాలానగర్ 10.50PM
సినిమాస్ - చందానగర్ 10.50PM
పిపిటి - మియాపూర్ 1.45PM

రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.30PM
బీ ఫార్ హోమ్ - కూకట్‌పల్లి 10.15,1.30
మూవీమాక్స్ - అమీర్‌పేట 7.00PM
ఎస్.వి.ఎస్ - గచ్చిబౌలి
స్పైమాల్ - సనత్‌నగర్ 1.00PM
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
మూవీమాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35

వరంగల్: రాధిక ఎ/సి - వరంగల్; జెమిని 70 - వరంగల్; అమృత 70 - హన్మకొండ; శ్రీకృష్ణ క.మం - జనగాం; బియర్స్ - నర్సంపేట్; ఆనంద్ - భూపాలపల్లి; కాకతీయ 70 - పరకాల; రామకృష్ణ - తొర్రూర్; లక్ష్మీ ఎ/సి - మరిపెడ; బాలాజీ 70 - కె.సముద్రం; అమృత్ 70 - మహబూబాబాద్; వెంకటేశ్వర 70 - చేర్యాల; మోహన్ 70 - కె.సముద్రం; మూర్తి క.మం - నెక్కొండ; మోహనరంగ - పరకాల; లక్కీ 70 ఎ/సి - తొర్రూర్; దుర్గ 70 ఎ/సి - స్టేషన్‌ఘన్‌పూర్
ఖమ్మం: ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం; పూర్ణ - కొత్తగూడెం; ఉదయభాస్కర్ - భద్రాచలం

సాయిబాలాజీ - సత్తుపల్లి; సీతారామ - మణుగూరు; కళాంజలి - ఇల్లందు; వెంకటరామ 70 - తల్లాడ; వాణి 70ఎంఎం - మధిర; శివం 70 ఎ/సి - సారపాక; బాలాజీ - కల్లూరు; లక్ష్మీకళ ఎ/సి - అశ్వారావుపేట
కరీంనగర్: శివ - కరీంనగర్; ప్రతిమ - కరీంనగర్; శ్రీనివాస - గోదావరిఖని; బాలాజీ - జగిత్యాల; నటరాజ్ - సిరిసిల్ల; లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి; వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్; కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల; సంగీత 70 - పెద్దపల్లి; మురళీ డీలక్స్ - జమ్మికుంట; శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

సాధిక విజన్ ఫెస్ట్ - కామారెడ్డి; చంద్ర 70 - దర్పల్లి; శ్రీరామ సినిమాస్ - మల్లాపూర్; ఎస్.ఆర్ సినిమాస్ - మంథని
నిజామాబాద్: దేవి 70 - నిజామాబాద్; ప్రియా డీలక్స్ - కామారెడ్డి; వెంకటేశ్వర - బాన్సువాడ; పరమేశ్వర - బోధన్; శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట; వెంకటేశ్వర - పిట్లం; వెంకటేశ్వర - దర్పల్లి; బృందావన్ - ఆర్మూర్; రామప్రసాద్ - నాగిరెడ్డిపేట
మహబూబ్‌నగర్: ఏషియన్ - మహబూబ్‌నగర్; వెంకటేశ్వర 70 - గద్వాల్; దేవి 70 ఎ/సి - కల్వకుర్తి; మనోహర్ - నారాయణపేట; సాయిరాం 70 - అచ్చంపేట

రామకృష్ణ 70 - షాద్‌నగర్; పరమేశ్వరి - కొత్తకోట; పార్థసారథి - కల్వకుర్తి; వనమాల - మక్తల్; భువనేశ్వరి 70 - విజా; రాఘవేంద్ర - మక్తల్; వెంకటేశ్వర - కొల్లాపూర్; రాఘవేంద్ర - దేవరకద్ర; వెంకటేశ్వర - ఆమనగల్; శ్రీవాసు 70 - కడ్తల్; రమణ - నాగర్‌కర్నూల్
నల్గొండ: నటరాజ్ - నల్గొండ; రాఘవ - మిర్యాలగూడ; ఈశ్వర్ మహల్ - సూర్యాపేట; లక్ష్మీ - సూర్యాపేట; విక్రాంత్ ఎ/సి - మిర్యాలగూడ; విఘ్నేశ్వర ఎ/సి - కోదాడ; సుజన ఎ/సి - చిట్యాల; రామకృష్ణ - నకిరేకల్; మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్; లక్ష్మీ 70 ఎ/సి - మోత్కూర్; మహేశ్వరి - తిరుమలగిరి; వసుంధర - భువనగిరి; పద్మావతి - తాడూరు; వెంకటాద్రి - నేరేడుచర్ల; విజయలక్ష్మి - నాంపల్లి; వెంకటేశ్వర 70 - కోదాడ; అంబరీష్ 70 - ఆలేరు; వెంకటేశ్వర 70 - హుజూర్‌నగర్
ఆదిలాబాద్: నటరాజ్ - ఆదిలాబాద్; జెమిని - మంచిర్యాల; నటరాజ్ ఎ/సి - నిర్మల్; రామకృష్ణ - బెల్లంపల్లి; మహేశ్వరి - కాగజ్‌నగర్; మహానంది - లక్సెట్టిపేట; కమల ఎ/సి - బైంసా; వెంకటేశ్వర - చెన్నూర్; వెంకటేశ్వర - మంచిర్యాల; విక్రమ్ హౌస్ - ఆసిఫాబాద్

మెదక్: సాయిదత్త - మెదక్; శ్రీనివాస - సిద్దిపేట; నటరాజ్ - సంగారెడ్డి; మహేశ్వరి - నరసాపూర్; బాలాజీ - జహీరాబాద్; ఆనంద్ ఎ/సి - గజ్వేల్; సాయి డీలక్స్ - నర్సాపూర్; వెంకటేశ్వర - రామాయంపేట
రంగారెడ్డి: సినీమ్యాక్స్ - వికారాబాద్; శ్రీకాంత్ - తాండూరు; శారద ఎ/సి - పరిగి; మణికంఠ - చేవెళ్ల
రాయచూర్: పద్మనాభ - రాయచూర్; శరణబసవేశ్వర - సింధనూర్; లక్ష్మీ 70 - దేవదుర్గ; చంద్రహాస్ 70 - గంగావతి; ప్యారడైజ్ - సిరుగుప్ప

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 5.45pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.20pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో
SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్‌ఐ నోమ - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ/వెంకటాద్రి 70 ఎ/సి - కూకట్ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.15,4.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40
తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

రేపటి నుండి: ఈశ్వర్ - అత్తాపూర్; గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ; BR హైటెక్ 70 - మాదాపూర్; శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్; జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం; భ్రమరాంబ 70ఎంఎం - వనస్థలిపురం; భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల; మహేశ్వరి 70ఎంఎం - జీడిమెట్ల; మహేశ్వరి 70ఎంఎం - పెద్దపల్లి; ముకుంద్ - మేడ్చల్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 2.00PM
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.00pm
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 4.10pm
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm
PVR ఎస్‌ఐ నోమ - మల్లాపూర్ 4.50pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 7.40pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm
INOX ఓరియన్ మాల్ - బోయినపల్లి 4.30pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 3.10pm
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm
Cinepolis సుధా - శాలిబండ 8.05pm
Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఏషియన్ శ్రీ సినీప్లెక్స్ - ఆర్.సి.పురం 11.10pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 11.00am
ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి 7.20pm
శ్రీ శివానీ - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
సినిమాస్ - బాలానగర్ 4.30pm
సినిమాస్ - చందానగర్ 4.20pm
సినిమాస్ - మియాపూర్ 10.50pm
రాఘవేంద్ర - మల్కాజిగిరి 4.40pm
బీ ఫార్ హోమ్ - కూకట్‌పల్లి 10.45,4.45
మూవీమాక్స్ - అమీర్‌పేట 2.00,7.45
ఎఎంబి - గచ్చిబౌలి 10.00,6.00
స్పైమాల్ - సనత్‌నగర్ 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 11.00am
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమాక్స్ - మౌలాలి 1.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.00pm
మిరాజ్ - రాయదుర్గం 4.25pm

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్ (ప్రశాంత్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00AM

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30AM
తాళ్కూరి 70ఎంఎం - ఇ.సి.ఐ.ఎల్ 6.15PM
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్‌ఐ నోమ - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

NAVODAYA PICTURES 9505093322, 9848028739



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఈజీఎస్ జిల్లా పర్యవేక్షణ అధికారి వీణ



- జిల్లాలో మొదలైన నేతల వలస బాట
- కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా గోడం నగేష్
- త్వరలోనే హస్తం పార్టీ గూటికి చేరనున్న ఎంపీ బాపురావు
- నేతల వలసలతో డీలా పడుతున్న బీఆర్ఎస్ పార్టీ క్యాడర్
- ఆసక్తి రేపుతున్న జిల్లా రాజకీయ పరిణామాలు

జిల్లాలో రాజకీయ.. సమీక'రణ'ం!

ఆదిలాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. లోక్‌సభ స్థానాన్ని మళ్లీ తన ఖాతాల్లో వేసుకునేందుకు బీజేపీ ఎత్తుగడలు వేస్తుండగా.. గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపుతోంది. బీఆర్ఎస్ మాత్రం రాజకీయ పరిణామాలను పసిగడుతూ సైలెంట్‌గా కనిపిస్తుంది. ఇప్పటికే జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, మాజీ ఎంపీ గోడంనగేష్‌లు కారు దిగి కమలం పార్టీలో చేరిపోవడం చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే మరికొంత మంది నేతలు పార్టీ మారే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆదివాసీ ఉద్యమ నేత, సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు బీజేపీ టికెట్ కోసం చివరివరకు ప్రయత్నాలు చేసిన ఫలితం లేకపోవడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరుతాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో గోడం నగేష్, రాథోడ్ రమేష్, సోయం బాపురావుల మధ్యనే ప్రధాన పోటీ కనిపించింది. ఈసారి కూడా పార్టీలు వేరైనా ఈ ముగ్గురు నేతలే ఎన్నికల బరిలో ఉంటారన్న ప్రచారం జరుగుతుంది. వీరిలో ఎవరో ఒకరు గెలిచే అవకాశాలు లేకపోలేదంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ మరో రెండు మూడు రోజుల్లోనే విడుదలయ్యే అవకాశం ఉండడంతో జిల్లా రాజకీయ సమీకరణలు మరింత వేగంగా మారిపోతున్నాయి. నిన్నమొన్నటి వరకు ఒకరి పై ఒకరు దుమ్మెత్తి పోసుకున్న నేతలే ప్రస్తుతం ఒకే పార్టీలో కొనసాగడంతో రాజకీయ రంగు మారిపోతుంది. అనూహ్యంగా జిల్లా రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు సర్వత్రా ఆసక్తి రేపుతున్నాయి.

వలస నేతకే బీజేపీ టికెట్

గత కొద్దిరోజులుగా ఉత్కంఠ రేపుతు వస్తున్న బీజేపీ టికెట్‌పై ఆ పార్టీ అధిష్ఠానం ఓ నిర్ణయానికి వచ్చింది. టికెట్ హామీతోనే కమలం పార్టీలో చేరిన మాజీ ఎంపీ గోడంనగేష్‌ను అభ్యర్థిగా ఖరారు చేస్తూ రెండవ జాబితాను విడుదల చేసింది. మొత్తం 42 మంది ఆశావహ నేతలు పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా చివరకు వలస నేత గోడంనగేష్ వైపు బీజేపీ పార్టీ మొగ్గుచూపడంపై చర్చనీయాంశంగా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీచేసి ఓటమి పాలైన గోడం నగేష్ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతూ వచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ



ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఆయన ఎంతగానో ఆసక్తి చూపారు. చివరకు బీఆర్ఎస్ టికెట్ దక్కక పోవడంతో సైలెంట్‌గా పోయారు. అందరూ ఊహించినట్లుగానే నగేష్ కమలం పార్టీలో చేరిపోవడంతో టికెట్ ఆయనకన్నదే ఖాయమై పోయింది. బుధవారం విడుదల చేసిన రెండవ జాబితాలో నగేష్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పార్టీ అధికారిక ప్రకటన చేసింది. నగేష్ కమలం పార్టీలో చేరిక వెనుక ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కీలకంగా వ్యవహరించారనే టాక్ సర్వత్రా వినిపిస్తుంది. బీజేపీ పార్టీలో చేరడంతో పలువురు సీనియర్ నేతలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. అయిన బీజేపీ అధిష్ఠానం అభ్యంతరాలను పక్కనపెట్టి వలసనేతకే మద్దతుగా నిలిచింది. చివరివరకు ప్రయత్నాలు చేసిన సోయం, రాథోడ్ రమేష్‌లకు నిరాశే మిగిలింది. దీంతో వీరిద్దరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. వీరిద్దరు నేతలు పార్టీలో ఉంటారా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

డైలామాలో సోయం

కమలం పార్టీ హ్యాండ్ ఇవ్వడంతో సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావు డైలామాలో పడినట్లు కనిపిస్తుంది. ఆయన కమలం పార్టీలోనే కొనసాగుతారా? లేదా? కాంగ్రెస్ పార్టీలో చేరిపోతారా? అనేది ఇంకా సందిగ్ధంగానే కనిపిస్తుంది. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం ఖాయమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆయనతో కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు టచ్‌లో ఉన్నట్లు కూడా తెలుస్తుంది. అధిష్ఠానం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే ఆయన చేరిక ఉంటుందని చెబుతున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశించిన సోయంకు దక్కలేదు. చివరి సమయంలో రాథోడ్‌రమేష్‌కు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. దీంతో ఆయన కమలం పార్టీలో చేరిపోయి గెలుపొందారు. ఈ సారి మళ్లీ అదే సీన్ రివర్స్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. కమలం పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సరైన ఆదివాసీ అభ్యర్థి లేకపోవడంతో సోయం వైపే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. దాదాపుగా సోయంకే కాంగ్రెస్ టికెట్ వస్తుందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. తెరపైకి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును తీసుకొస్తున్న ఆయనకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సరైన సంబంధాలు, పరిచయాలు, పలుకుబడి లేక పోవడంతో పార్టీ ఆలోచనలో పడినట్లు సమాచారం.

బీఆర్ఎస్ టికెట్ వద్దంటున్నారు!

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్ నుంచి నేతలు వలస బాట పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఇచ్చేందుకు అధిష్ఠానం ఒకే అంటున్న కొంత మంది నేతలు వద్దంటూ మొండికేస్తున్నారు. ఇప్పటికే మాజీ ఎంపీ గోడం నగేష్‌తో పాటు జడ్పీ చైర్మన్ రాథోడ్‌జనార్ధన్, డీసీసీబీ చైర్మన్, పలువురు సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కమలం, కాంగ్రెస్ పార్టీలలో చేరిపోయారు. దీంతో బీఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా డీలా పడిపోతుంది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభావం ఏ మాత్రం ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నోటిఫికేషన్ వెలువడగానే మరికొందరు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఇతర పార్టీల్లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జాన్సన్‌నాయక్ పార్టీలో కొనసాగుతున్నారు. వీరిద్దరిలో ఎవరికో ఒకరికి అవకాశం దక్కనుంది. కానీ కాంగ్రెస్, బీజేపీలు ఆదివాసీ నేతలకు టికెట్ ఇస్తే బీఆర్ఎస్ వాటికి ప్రత్యామ్నాయంగా లంబాడా సామాజికవర్గానికి చెందిన నేతలకు టికెట్ ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఓ వర్గానికి మరింత దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తోంది.

నిర్ణీత కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులను నిర్వహించాలి

బజార్‌హత్నూర్, మార్చి 13: మండలవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలు నిర్వహించే పనులు నిర్ణీత ప్రామాణికంగా ఉండే కొలతల మేరకు సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్‌లు కొలతలను సూచించి, వారికి పూర్తి కూలీ వచ్చే విధంగా పనులను నిర్వర్తించాలని అంబుడ్స్‌మ్యాన్ (ఉపాధి హామీ పనుల జిల్లా పర్యవేక్షణ అధికారి) వీణ అన్నారు. బుధవారం మండలంలోని దిగ్నూర్, రాంపూర్, దేగామ, చందునాయక్‌తండా గ్రామాలలో నిర్వర్తిస్తున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో ఉన్న కూలీల పేర్లను మాస్టర్లలో చదివి హాజరును నమోదు చేశారు. పనికి వచ్చే కూలీల పేర్లు మాత్రమే మాస్టర్లలో నమోదు చేయాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆమె హెచ్చరించారు. కూలీలకు అధిక మొత్తంలో కూలి డబ్బులు వచ్చేవిధంగా టీఏలు వారికి పనులను అప్పజెప్పాలని, అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు కొలతల ప్రకారం కూలీలు పనులు చేసేవిధంగా చూడాల్సి బాధ్యత మీదేనని వారికి సూచించారు. పనిచేసిన పనికి తగినవిధంగా కూలి డబ్బులు రాకపోతే వెంటనే కూలీలు స్థానికంగా ఉండే ఏపీవోకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కూలీలు సమయానికి వచ్చి ఎవరిపని వారుచేసుకోవాలని, ప్రతీరోజు మాస్టర్లలో హాజరు నమోదుని చెక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఏఎఫ్ఏలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ బీజేపీ అభ్యర్థిగా గోడం నగేష్

- వలస నేతకే దక్కిన అవకాశం



ఆదిలాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎంపీ గోడం నగేష్‌ను ఖరారు చేస్తూ బుధవారం అధికారిక ప్రకటన చేసింది. టికెట్ హామీతోనే కమలం పార్టీలో చేరిన మాజీ ఎంపీ నగేష్‌ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. మొత్తం 42 మంది ఆశావహ నేతలు బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా.. చివరకు వలస నేత వైపే మొగ్గుచూపడం చర్చనీయాంశంగా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలైన నగేష్ ఇంత కాలం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతూ వచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజక వర్గం నుంచి పోటీ చేసేందుకు ఆయన ప్రయత్నాలు చేశారు. చివరకు బీఆర్ఎస్ టికెట్ దక్కక పోవడంతో సైలెంట్‌గా పోయారు. అందరు ఊహించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికలకు ముందు గోడం నగేష్ కమలం పార్టీలో చేరిపోవడంతో టికెట్ ఆయనకన్నదే ఖాయమైపోయింది. బుధవారం విడుదల చేసిన రెండవ జాబితాలో నగేష్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పార్టీ అధికారిక ప్రకటన చేసింది. గోడం నగేష్ కమలం పార్టీలో చేరిక వెనుక ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కీలకంగా వ్యవహరించారనే టాక్ సర్వత్రా వినిపిస్తోంది. ఆయన పార్టీలో చేరడంతో పలువురు సీనియర్ నేతలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. టికెట్ ఇవ్వద్దంటూ డిమాండ్ చేశారు. అయిన బీజేపీ అధిష్ఠానం పార్టీ నేతల అభ్యంతరాలను పక్కనపెట్టి వల సనేతకే మద్దతుగా నిలిచింది. చివరి వరకు ప్రయత్నాలు చేసిన సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్‌లకు నిరాశే మిగిలింది. దీంతో వీరిద్దరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిం ది. అసలు ఈ ఇద్దరు నేతలు పార్టీలో ఉంటారా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రంజాన్ వేళలు

గురువారం	శుక్రవారం
ఇఫ్తార్	సహర్
సా.6.31	ఉ.5.02



తప్పులు చేయడం సహజం.. చేసిన తప్పులకు పశ్చాతాపం చెందివాడే శ్రేష్ఠుడు.

సంక్షిప్త సమాచారం

నీటి సరఫరాకు అంతరాయం

ఉట్నూర్, మార్చి 13: ఉట్నూర్ ఏజెన్సీలోని ధనోరా ఇన్‌టెక్ వెల్ దగ్గర నిర్వహణ మరమ్మతులు గురువారం నుంచి చేపడుతున్నందున గురు, శుక్రవారం రెండు రోజుల పాటు ఉట్నూర్ ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, సిరికొండ మండలాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ వెంకటపతి తెలిపారు. ప్రజలు సహకరించి ప్రత్యామ్నాయ నీటి వనరులు తెచ్చుకోవాలని కోరారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వినియోగదారులకు ఇబ్బందులు

తాంసి, మార్చి 13: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. బుధవారం తాంసి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని తాంసి, భీంపూర్, తలమడుగు మండలాలకు సంబంధించిన వినియోగదారులతో నిర్వహించారు. తమ సమస్యను తెలిపేందుకు కోసం మూడు మండలాలకు చెందిన పలువురు విద్యుత్ వినియోగదారులు ఒక్కసారిగా రావడంతో స్థలం సరిపోక ఎండలో కూర్చోవలసి వచ్చింది. సమయానికి విద్యుత్ శాఖ అధికారులు ఆలస్యంగా రావడంతో కూడా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడవలసి వచ్చింది.

కుష్ఠుపై కొనసాగుతున్న సర్వే

బోథ్, మార్చి 13: మండలంలో గత మూడు రోజుల నుంచి కుష్ఠు వ్యాధిపై వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు సర్వే నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి ఇంట్లో వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ ఏవైనా అనుమానాస్పద మచ్చలు ఉంటే పరిశీలించి పేరు నమోదు చేసుకుంటున్నారు.

'సమస్యల పరిష్కారానికి కృషి'

గూడిహత్నూర్, మార్చి 13: ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఎంపీపీ కేంద్రే జ్ఞానోబా అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలన్నీ దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అన్నీ గ్రామాలకు నీటి సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. మన్నూర్ గ్రామంలో బీసీ కాలనీలో ఇళ్లపై 11కేవీ విద్యుత్ తీగలు ఉండటంతో ఇంటి నిర్మాణాల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడి నుంచి విద్యుత్ లైన్ తొలగించాలని ఏఈ గౌతమ్‌ను ఆదేశించారు. ఇందులో ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై, ఎంపీటీసీలు సాగిర్‌ఖాన్, అంకతి సవిత, పెందూర్ లలిత, కోవ తులసి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేకశ్రద్ధ

తాంసి, మార్చి 13: మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఎంపీడీవో మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని వడ్డాడి, హస్నాపూర్ గ్రామాలలో ఉన్న నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ నర్సరీలలో పదివేల మొక్కలకు సరిపడా సంచులను నింపి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యదర్శులు వారివారి విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేద్దాం

- మహారాష్ట్ర ఐజీ డాక్టర్ చిరాంగ్ దోర్జి
- మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో అధికారులతో సమావేశం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



మాట్లాడుతున్న మహారాష్ట్ర ఐజీ డాక్టర్ చిరాంగ్ దోర్జి



పాల్గొన్న అంతర్ రాష్ట్ర జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు

ఆదిలాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేయాలని మహారాష్ట్ర ఐజీ డాక్టర్ చిరాంగ్‌దోర్జి అన్నారు. బుధవారం మహారాష్ట్ర చంద్రపూర్ పారెస్టు అకాడమిలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, చంద్రాపూర్, యవత్‌మాల్, నాగపూర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముందస్తు ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మార్గంలో డబ్బు, మద్యం, గంజాయి, జంతువుల రవాణా లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. పోలీసు, అటవి శాఖ, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.అలాగే సరిహద్దుల్లో అక్రమంగా అనుమతులు లేకుండా తరలించే మద్యం, డబ్బు, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ వచ్చిన వెంటనే ఏర్పాటు చేయాల్సిన అంశాలపై జిల్లాల వారీగా చర్చించారు. రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రత చర్యల్లో భాగంగా పకడ్బందీగా స్పెషల్ పార్టీ బృందాలను నియమించడం జరిగిందని, గత ఎన్నికల్లో జరిగిన సంఘటనను గుర్తు చేస్తూ ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఇందులో కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ గౌస్‌ఆలం, ఆసిఫాబాద్ ఎస్పీ కె.సురేష్‌కుమా ర్, చంద్రపూర్ కలెక్టర్ వినయ్‌గౌడ్, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ ఎస్పీఎం సుదర్శన్, యవత్‌మాల్ జిల్లా ఎస్పీ పవన్‌బన్సాద్, ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువత ప్రైవేట్ ఉద్యోగాల్లోనూ రాణించాలి

- ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో ఖుష్బుగుప్త
- కుమరంభీం ప్రాంగణంలో జాబ్‌మేళాకు అపూర్వ స్పందన
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగులు



మాట్లాడుతున్న ఐటీడీఏ ఇన్‌చార్జీ పీవో ఖుష్బుగుప్తా



జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగులు

ఉట్నూర్, మార్చి 13: ఉమ్మడి జిల్లాలోని గిరిజన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ప్రైవేట్ రంగంలో కూడా రాణించాలని ఐటీడీఏ ఇన్‌చార్జీ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరైన గిరిజన యువతను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. చదువుకున్న ప్రతీఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించడం సాధ్యం కాదని, ముందుగా అవకాశం వచ్చిన ప్రైవేట్ ఉద్యోగాలలో కూడా స్థిరపడి ప్రభుత్వ ఉద్యోగాల కోసం అన్వేశించాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారని, వారి ఆశయాలకు అనుగుణంగా తల్లిదండ్రులకు భారంకాకుండా ప్రైవేట్ ఉద్యోగాలలో కూడా చేరి ప్రభుత్వ ఉద్యోగాల కోసం కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం చదువుకున్న యువత చెడు వ్యసనాల వైపు మల్లకుండా ఉండడానికి ప్రైవేట్ కంపెనీలను ఆశ్రయించి జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా 17 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై 149 మంది నిరుద్యోగ గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్ నూతనంగా ఉద్యోగానికి ఎంపికైన దిగంబర్‌కు అపోలో ఫార్మసీలో అసిస్టెంట్ ఉద్యోగం నియామక పత్రాన్ని అందించారు. ఇందులోలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి, జేడీఎం నాగభూషణం, పెస కోఆర్డినేటర్ అర్క వసంతరావు, కిసాన్‌మిత్రా జిల్లా కోఆర్డినేటర్ కుమ్ర వినాయకరావు, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఉద్యానవనాధికారి సందీప్‌రెడ్డి, తదితరులున్నారు.

'గిరిజన క్రీడా పాఠశాలలతో ఉజ్వల భవిష్యత్తు'

ఉట్నూర్, మార్చి 13: గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలల్లో చదువు కుంటున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, క్రీడా పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని గిరిజన సంక్షే మ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కొమురంభీం కాంప్లెక్స్ మైదానంలో జిల్లాస్థాయి గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు రెండవ రోజు కొనసాగాయి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా వీరిని తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జాతీయస్థాయిలో కొత్త రికార్డు నెలకొల్పుతూ గిరిజన విద్యార్థులు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నారని అన్నారు. రెండో రోజున జిల్లావ్యాప్తంగా 182 మంది బాలురు, 102 మంది బాలికలు హాజరయ్యారని, వీరికి శారీర ధారుడ్య పరీక్ష లు, బ్యాటరీస్టులు నిర్వహించారు. ఇందులో జిల్లా క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ఏటీడీవోలు క్రాంతికుమార్, నిహారిక, ఫిజికల్ డైరెక్టర్‌లు జాదవ్ హేమంత్, పి.లక్ష్మణ్, ఆర్.గోపాల్, శ్రీనివాస్, రవీందర్, జలపతి, ప్రతాప్ సింగ్, జైవంతరావు, కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.